
కథానిక:



# పాలెంలో బొమ్మలాటలు

ఎంకటసుబ్బయ్యగోరి బుడ్డకేతగాడు నూరాయి నెత్తిన కండువా ఏసుకుని ముక్కు ఎగదోసుకుంటూ లోన ఏందేందో గొనుక్కుంటూ సత్రంకాడ రావిసెట్టు దగ్గిర కొచ్చే తలికి ఆడతోలుబొమ్మలాట పందిరి అప్పుడే లెగిసి కూకుంటది. పందిరి అట్ట నూసీ నూడక తలికే నీలకుండ పగిలి నీలు కార్నట్టు నూరాయి పానం అటనే దిగజారి పోయింది.

అసలు నూరాయి యిసుకంటి బొమ్మలాటలు నూసేపద్దతే వేరు. బొమ్మలాట ఆడే నాటికి పద్దినాల ముంగల బలానిదినం బలాని పోట, బలాని మిటావోరు, బలాని తోల్బొమ్మలాట ఆడ్తారని వూరికి ముంగల నూరాయి పెతోరికీ సెప్పాల. ఆ మయిన మిటాఓరు వూళ్లో కొచ్చి దిగినాక ఆ రందగ్తో పరాసికాలాడ్తా, దగ్గిర దగ్గిర తిరిగి పందిరి ఏసేయాలా, బొమ్మలాట మొదలు కాట్టేముంగలా పురసంచును పందిరి సాయలకు రానీకుండా ఓ కోపు కాత్తా, మద్దె మద్దె మిటావోర్కి వుసా రెక్కిత్తా వుండాల. అసుకంటి పద్దతి యిప్పుడు పెడదిరిగింది.

ఎప్పుడో పద్దినాలకి ముంగలే తెల్సింది నూరాయికి నాంచారిమిటా వొచ్చి పాలెంలో సత్రంకాడ రావిసెట్టుకింద బొమ్మలాట ఆడబోతుండారని. ఈ సమాశారం అట్ట తెల్సిందో లేదో ఎంటనే నూరాయి గెహించాడు. అయ్యతనిని ఎంకటసుబ్బయ్యగోరింటో జీతానికి కుదురుస్తా అరి గొడ్డ సాయిట్లో గొడ్డతో బాటు కట్టేసి పోయ్యాడని :

కన్నీకటి పడే యాలకి పుగాకు పాయలు నీల్సుకుంటూ ఎంకటసుబ్బయ్యగోరు పాలెంలో బొమ్మలాట యవారాలేందో యిశారిద్దామని బయలెల్లి అట్ట మలుపు తిరిగాడో లేదో నూరాయి గొడ్డ సాయిట్టోంచి సల్లగా జారి సత్రంకాడి కొచ్చి నిలబడ్డాడు.

తెల్లారి నాంచారి మిటా సెరువుగట్టు మీనకుండా పాలెంలోకి రాటం గొడ్డ సాయిడి గోడెక్కి ఎప్పుడో నూశాడు నూరాయి. ఇం కూసేపటికి నాంచారి మిటా బాపనయ్య బజార్లో కొచ్చి వొత్తావుంటే ఎనికత్తే కొండాయ్, కోటాయ్, కాంతాయ్, రంగాయ్ రత్తాయ్లతో బాటు జడెగెర్కుంటూ సీతాయి రాటం నూసిన నూరాయి సాయిడి నూరుకు అటనే కరుసుకు బొయ్యాడు.

నాంచారి మిటా పాలెంలోకి జేర్నిట్టు తెలిసి మోత లెగిసి పోతావుంటే. యీడ గొడ్లసాయిట్లో సందేలదాకా సెవకేత్తా కూకుండ నూరాయికి ఎంకటసుబ్బయ్య

రచన:

## శ్రీ మా. గోఖలే

గోరు అట్ట ఎల్లి సందు తిరగనే తిరిగే తలికి కూతకూసి యలకాడ కొచ్చి పట్టెట్టు సత్రం కాడికొచ్చి పడ్డాడు.

అయితే ఏం—పందిరి అప్పుడే లెగిసి కూకుంటది. తన సెయి తగలందే ఆ పందిరి లెగిసి కూకుండది! ముందనించి దారి దప్పిన దూడకి మల్లే బందిరి సుట్టూతా నూత్తుండ నూరాయికి పందిరికి కాత్తె పెడగా కోపు గాసిన పోలీసులకి మల్లే కొండాయ్, కోటాయ్, కాంతాయ్, రంగాయ్, రత్తాయిలు సోల్పున నిలబడుంటం వయినంగా అగుపించింది. ఒక్కపాలి యీ పుమీన ఖురదమట్ట పాకి నట్టయింది నూరాయికి.

అయ్యా తనని ఎంకటసుబ్బయ్యగోరి గొడ్డసాయిట్లో కట్టెయ్యకనే బోతే తన కన్న ముంగలగా కొండాయి మిటా ఆవజాన ఆడ నిలబకుండేగేనా!

“ఆర్నీ కూరాయ్!” అని అరిశాడు కొండాయి.

“ఆర్నీ నూరాయ్!” అనరిశారుకోటాయి, కాంతాయ్, రంగాయ్ రత్తాయిలు.

“ఆళ్లదే యీడ పెత్తనం. తనని పదామడ ఎనిక్కి నెట్టారాళ్లు.” అనుకుండాడు నూరాయి.

”ఓరి రాంరార నూరాయోవ్!” అనరిశారు కొండాయిమిటా.

“ఆళ్లయ్యోళ్ళు అళ్లని యీడికి బోతానంటే ఆడకి పోనిత్తారు. ఆళ్లయ్యోళ్ళు మంచోళ్లు” అనుకుండాడు నూరాయి.

“ఇంటి కెల్లి యిప్పుడే వొత్తా లేరా!” అంటూ నూరాయి అట్ట ముంగలికి ఒక్క అడుగు ఏశాడో లేదో లంబాడి కొట్టు పక్కనించి కడ్డీకి మల్లే వొత్తుండ ఎంకటసుబ్బయ్యగోరు అట్ట అగుపించే తలికి యిగ అట్టనే ఎనిక్కి తిరిగి లగెత్తిన లగెత్తడం రత్తమ్మ సందు మలుపుకాడి కొచ్చి పడ్డాడు నూరాయ్.

“ఒరేయ్?” అంది మలుపు మొత్తనుండ ఆ యిగ్రహం.

“అమ్మ సత్తిన్రో రయ్యో-” అంటూ అటనే ఆ యిగ్రహ మీ్ానకు వొరిగాడు నూరాయ్ సేకట్లో ఏది ఏ దయిందీ తెలవక.

“అమ్మ సంపావురా నూరాయో.” అందా యిగ్రహం నూరాయిని గెట్టిగా వాటేసుకుంటూ.

“ఎవురూ?” అన్నాడు నూరాయి యిగ్రహం జడ సేతికి తగిలే తలికి కాత్తె తెప్పరిల్లుకుంటూ.

“సీతాయిరా నేనూ, సంపితివి గదంట్రా నూరాయ్.”

“సీతాయ్? నువ్వేనంటే?”

“నేనేరా నూరాయ్.”

“ఆసి నువ్వేనంటే నిజంగా? అడలుకు సత్తిని గదంటే దెయ్యం పీకనే పీకిందనీ-”

“ఛీ సచ్చినోడా అరవమాక.”

"అరవన్నేయే సీతాయ్, ఇదిగో, ఏందే ను వ్వీడ సేత్తుండదీ ?"

"నువు అట్నుంచి లగెత్తుకురాటం సూసి యీడ యిట నిలబడ్డానూ, ఆ మైనవొచ్చి నాట యినిపిచ్చుకోకుండా నే మీదబడ్తివి."

"సంపావుగదంటే."

"స్సాల్లే వూర్కో - యింకా మీనబడే, సూడయ్య పాపం"

"తెలవలేదు లేయే సీతాం- దెబ్బ తగిలిందంటే! పానీలే. మరి యెందుకే మూల నుంచుండావూ ?"

"నీ కోసమే రా"

"నా కోసమంటే?"

"అవున్రా"

"ఎందుకే నా కోసం?"

"ఒరే సూరాయోవ్, నే బొమ్మలాట కెల్తుండాగా!" అంది సీతాయి.

"ఏందీ ? అన్నాడు సూరాయ్.

"నే నాంచారయ్య బొమ్మలాట కెల్తుండాగా! మా జేజి నన్ను తీసికెల్తా నంది!" అంది సీతాయ్,

"నిజింగా నంటే?"

"నిజంగా నేరా. కావాలంటే మాజేజి నెల్లి అడుగు. తెల్సుద్ది"

"మీ అయ్య ఎల్లమన్నాడంటే?"

"మా అయ్యా, మా అమ్మ అంతా ఎల్లమన్నారు నన్ను"

"పానీలేవే సీతాం, నీకేం, నువు ఎట్టన్నా ఎల్తావు."

"అదేందిరా సూరాయ్! మరి నువ్వు గూడా రాటంలేదంట్రా ?"

"మా అయ్య నన్ను పోనీయడు."

"ఎందుకని పోనియ్యడ్రా మీ అయ్య నిన్ను ?"

"ఎంకట సుబ్బయ్యగోరి గొడ్డసాయిడి యిడిసి రావద్దంటాడు."

"అదేందిరా ? బొమ్మలాటన్నా సూడ నియ్యడంట్రా మీ అయ్య?"

"నీకు తెలవదులేయె. మా అయ్య సంగతీ"

"మొదులు నీ వడిగా వంట్రా మీ అయ్యనూ?"

నే నడక్కేం. ఎందుకనమ్మ, నాలుగు తన్నించుకోనా?"

"వృత్తినే తంతా డంట్రా మీ అయ్యా"

"వృత్తినే ఏం తంతాడో తెలువదుగానీ- ఎట్టనబ్బా-?"

"ఎట్టనేందిరా ఎల్లి అడక్కు. మొదులు అడక్కుండానే ఎట్టనంటావేం? ఒరేయ్ అంతమంది బొమ్మలాట సూత్తారు, నవు సూత్తే మీ అయ్య తప్పంటా డంట్రా?"

"అన డనుకో. మరి యీ ఎంకట సుబ్బయ్యగోరి గొడ్డ సాయిడి సంగతేమంటా?"

"ఆళ్లుమటుకు రారంట్రా బొమ్మలాట సూడనూ?"

"ఎందుకు రారూ! ఆళ్లొచ్చే నన్ను గొడ్డ సాయిట్లో పండుకో మంటారు."

"ఏందిరా అనేదీ, ఆరి గొడ్డసంగతి ఆరి కన్న నీ కెక్కువెట్టా?"

"బలేదానివే యింకా నయం! అయితే నాకు డబ్బిచ్చి జీతానికి పెట్టుకుండది పని ఎగొట్ట మనెట్టా?"

"ఎవు రన్నారూ, రేత్తిరి గొడ్లు నిదర బోతుంటే నువ్వాడ దేనికంటారుగానీ ? ఒరేయ్ బొమ్మలాటన్నా సూడక బోతే యింగ నువేం మడ్సివిరా?"

"అదే సూత్తుండా. పేసీ వొత్తే ఎట్టనబ్బా-?"

"ఎహ ఏం పేసీ రాదులే. ఒక్క పూట- అందుట్లో యిట్టాటి సమయంలో-ఎల్లి అడగరా మీ అయ్యనీ! మీ అయ్య మంచో ళ్లేరా నాకు తెల్సా"

"ఏం మంచో నాకు తెలవటంలా-"

"సక్కగా మా జేజి వొళ్లో పొండుకుని, తెల్లార్లూ బొమ్మలాట సూత్తా" అంటున్నది సీతాయి.

"ఆఁ సూశావులే." అన్నాడు సూరాయి.

"రావణాయుద్ధం సెబతాడంట నాంచారయ్య. అబ్బ! నువ్వు లైగాల్సిందే నంట! నాంచారయ్య అల్లుడు కేతిగాణ్ణి పడ్తే కడుపుబ్బిపోవాల్సిందే నంట! నాంచారయ్య పెళ్లాం బంగారక్క పాటలు బహు యిసురుగా పాడుద్దంట! సెన్నాపట్టందాకా మోత బుట్టిందంట నాంచారయ్య బొమ్మలాటంటే-" అనుకుంటున్నది సీతాయ్.

"ఇదిగో సీతాయోవ్-" అన్నాడు సూరాయ్ కొకబుట్టి.

"ఓరి పోరా; నీకన్న ఆ కొండాయోళ్లే నయం" అంది సీతాయి.

"యిదిగో! ఇయాల అర అర బొమ్మ దేవులు అడ్డాం ఒచ్చి నిలబడ్డాచరే, యీ నక్క సూరాయి బలాని సత్రంకాడ, రావి సెట్టు ఇవకాడ, ఏపసెట్టు వాలుకొమ్మ మీన కూకుని, నాంచారయ్యబొమ్మలాట గనక సూడక నేబోతే - హా రాభణా! -" అంటా గిరుక్కున సెక్రం దిరిగినట్టు తిరిగి బఁయ్‌మంటా యింటేపు లగెత్తుకెల్లాడు సూరాయి? సీతాయి అటనే నోరు దెరుసుకు సూత్తుంటే.

ఆమయిన యియాల బొమ్మలాట యవారం ఐసా పైసా తేలవాల్సిందే నను కుంటా వుసిమీన ఇంటికాడిదాకా వచ్చిన సూరాయి ఇంటిముంగల అరుక్కాడ అటనే జారిపొయ్యాడు అంతరిచ్చావ దారం తెగిన గాలిపటానికి మల్లే.

ఇంటో అయ్య వుండాడు. అమ్మ, అయ్యా ఏంగో జోరుమీన మాట్టాడ్తుండారు. యింగ అటనే అరుగుమొత్తకాడ సీకట్లో నక్కాడు సూరాయి.

"ఏందయ్యోవ్ పెట్టిలోంచి ఎర్రకండవా తీత్తుండావ్ ?" అంటుండది అమ్మ.

"తీత్తే తీశాక్లేం నువాడ కూకో. పతిదీ నీకు కావాల్సిందే నెట్టా?" అంటుండాడయ్య.



"పెతిదీ ఎవురిగ్గావాలా ? రేత్తిరిపూట పెట్టిలో వుండ ఎర్రకండవాతో ఏం పనొచ్చిందా అనడిగా, తప్పెట్టా?" అంది అమ్మ.

"ఎవు డన్నాడు తప్పనీ. దురగమ్మకు మల్లే అ దేదో మూల కూకుండా వచ్చకుంటే అపుడే తగుల్కొంటివి. వూరకనే పెట్టిలో వుంటే ఏసుకుంటుండా. కొనుక్కు తెచ్చుకుండది ఏసుకుంటానికి కాదెట్టా?" అన్నాడు అయ్య.

"ఏసుకుంటే ఎవురి కేం బట్టిందీ. యిన్నాలనించి పెట్టెలో వూరకనే వుండదిగా. యీ రేత్తి కేం పనొచ్చిందీ?" అంది అమ్మ.

"బువ దిన్నాక ఎంకయ్య ఓ పాలి రామం టే ఎల్తుండా లే-సానా పసందెది-నువ్వారికే బురదమట్టి ఎగిరిన కైగరమాక" అన్నాడు అయ్య.

"బురదమట్ట గిరదమట్ట అనమాక. అయితే ఎంకయ్య ఎర్రకండవా ఏసుకుని గాని రావద్దన్నాడెట్టా?" అంది అమ్మ.

"ఎహె రమ్మన్నేదులే, రెక్కొంప తగుల్కొనట్టు తగుల్కొండావూ. పెట్టిలో సెదపురు గేమన్నా సేరిందేమోనని నూసిపానీగండా అని వూరకనే కండవా ఏసుకుంటే రాగం మొదులు బెట్టావే యిదవకుతడా?" అన్నాడు అయ్య.

"ఆహాఁ అట్టనా-అయితే కూసేవుండు. నా ఆకుపచ్చ కోకగ్గూడ సెద లేమన్నా పట్టినయ్యేమో సూడనీ-"

"సెదలేం పట్టలేదు గానీ ఇపుడు నీ కోకలు గీక లేం తియ్యమాక-అహాఁ-అదేందీ పచ్చకోక కట్టుకుంటుండదీ!" అంటున్నాడు అయ్య.

"వూరకనే కట్టుకుంటుండాలే. కోకలు కొనుక్కొండది కట్టుకుంటానిక్కాదెట్టా? వుంపెట్టా-" అంటున్నది అమ్మ.

"ఇదిగో - అదేందీ తలగూడ దువ్వన్దే ఇదిగో ఏందమ్మోవ్ నీ యవారం!" అంటున్నాడు అయ్య.

"యవారమా? సెబతాలే సది-"

"ఇదేంది -యీ ఒకి అటుబోతావు తలుపు కాడికే?" అంటుండాడు అయ్య.

"ఎంకయ్య కాడ నా కూ పనంది. ఎల్తాంపదా" అంది అమ్మ.

"ఎంకయ్యా! ఎంకయ్య ఎవురూ? అయితే ఎంకయ్యని అట్టాంచు. ఇదిగో నమ్మోవ్ నువు బొమ్మలాట గిమ్మలాటకని పచ్చకోక గట్టి బయలెల్తుండావుగావాఁల మరదేందో-" అన్నాడు అయ్య.

"ఎంకయ్య ఎవురంటం కాడికొచ్చిందీ? అయితే ఎర్రకండవా ఏసింది బొమ్మలాట కాడికా అయ్యా? హుఁ అంత దొంగసాటుగా ఎల్లాలొచ్చిందా అయ్యా! నాకు తెలవదనుకుండా నీ ఏసిగాలూ-వుండు తెల్లాగ్గెగు స్తేమావూరు మాఅమ్మ అయ్య కాడి కెల్లకబోతే సూడు. ఎల్లకబోతే నాపేరు దురగమ్మ కాదనాల్సిందే. ఎంతన్యాయం! ఎంత మాయా! అన్నీ దొంగమాటలే, అంతా బూటకమే! మామ్మ, మాఅయ్యే గనక వుంటే ఈ మడిసి ఇట్టా జెత్తాడూ - హుఁ హూఁ - అమ్మఁ!"

"దురగమ్మతల్లీ యేడవమాకే నీకు దణ్ణం పెడతా, బుద్ధి గడ్డి తిందిలేవే -"

"వుండూ-నన్నంటుకోమాకా-అమ్మ-"

"పెద్దగా అరవమాకే తల్లా - యీ సూరాయన్నా వొత్తే బాగుండు. యదవ రాజేం ఏ యాలకూ - బొమ్మలాటకెల్దాం యిగ వూరుకోవే -"

"ఏం అక్కర్లా నువే ఎల్లు ఎర్రకండవాతో, సూరాయి నేనూ ఎటుబోతే నీకేం"

"అహాఁ అదుగందుకే - ఎదవ పనే జేశా-యాడో గజ్జల సప్పుడవుతుందే - యీ సూరాయి వొత్తే బాగుండు. దబ్బున బొమ్మలాట కెల్లొచ్చు - పాటలు యినొస్తుండయి మొదులు బెట్టలేగుగెందా - ఎవురా డా-సూరాయ్? ఏందిరా తలకాయి లోనికి బెట్టి అట్ట సూత్తుండావూ - చా యదవా-దబ్బున రామంటుంటే - ఎంకట్సుబ్బయ్యగోరితో సెప్పొచ్చావంట్రా?"

"మరే - ఆరు అటెత్తేనీ -" అన్నాడు సూరాయి లోనకొచ్చి అటనే గోడ కానుకుని యీపు రుద్దుకుంటా.

"చా యదవా-" అంటున్నాడు అయ్య.

"ఆడిమీదకి లెగవమాక వుత్తపున్నానికి-యీ డుండదిరా నీగళ్ల సాక్కియా - ఎల్లి ఏసుకోవేందిరా ?" అంది అమ్మ కళ్లు ఆడిస్తా.

"ఆ పెట్టిలో వుంది ఏసుకో తేరా దొబ్బనా?" అన్నాడు అయ్య.

ఆమయిన బయల్దేర్దం బయల్దేర్గం దాన్లో అమ్మ, అయ్యల్ని సందు సూసుకుని సల్లగా దాటేసి, బొమ్మలాటపందిరికి అసంట ఆళ్ల జేజికాడ కూకుని అటిటు నిక్కి నిక్కి సూత్తుండ సీతాయి జడతోక ఎనకమాలే ఎల్లి గబిక్కన ఓ గుంజు గుంజి, సెక్కలు, చీనాకేకు డబ్బాలు దద్దనామంటూ కేతిగాడు, బంగారక్క తెరమీనకు వొచ్చే యాలకి, యాపసెట్టుమీన కూకుండ కొండాయిముటాను ఎడా పెడా తోసుకుంటా ఎల్లి సెట్టుమయాన వాలుకొమ్మమీన కూకుండాడు సూరాయి.

---

## లలితపిన్ని

### (12-వ పేజీ తరువాయి)

అయిపోయాడు. బండిలోనే కూర్చుని, తలవంచుకుని కుమిలికుమిలి ఏడ్చాడు.

బండితోలే వెంకన్న అన్నాడు:

"తాతయ్యగోరూ! బంగారబొమ్మలాంటిపిల్లని యీ రొదవసచ్చినోళ్లకిచ్చారండీ! మీ యల్లుడి వూసు ఈ వూళ్లో ఎత్తితే సాలు అంతా తిట్టేవాళ్లే. ఎప్పుడూ మాలకూడెంలోనే ముండలమ్మట తిరుగుతాడంట. ఒల్లంతా రోగాలేనంట, నా యాలకి," అన్నాడు.

"ఒరే, నువ్వూరికే వాగబోకురా. అసలే ఆయన కష్టపడుతున్నాడు," అన్నాను నేను కోపంగా.

"నీ కేం తెలుసుద్దయ్యా? నేను మీ తాతయ్యగోరింటో యింతప్పట్నించీ పని సేశా. ఆ పిల్ల ఎసుమంటి పిల్లో నాకు తెలవదనా? మాలచ్చిమంటి తల్లి. ఎన్ని కష్టాలు పడుతుండదో ఆళ్ల సేతుల్లో." అన్నాడు వెంకన్న. ఆ మాటలు విని తాతయ్య మరీ కుంగిపోయాడు.

### 4

ఎక్కడ త్యాగరాజకృతి విన్నా నాకు మా లలితపిన్నే జ్ఞాపకం వొస్తుంది. ఆమె సంగీతం గాని, కంఠం గాని ఇప్పుడు జ్ఞాపకం తెచ్చుకుందామన్నా జ్ఞాపకం రావు. పెళ్ళికాకముందు ఎలా వుండేదో కళ్లు మించుకున్నా గుర్తుకు రాదు. కాని చంటిపిల్లని చంకన వేసుకుని ఎత్తెత్తి కాళ్లు వేస్తూ వచ్చి నన్ను పలకరించిన ఆ లలితపిన్నే జ్ఞాపకం వచ్చి మనస్సును రంపంకోత కోస్తుంది ఇప్పటికీ. ఆమె వ్యక్తిత్వానికి కేంద్రమైన వీణలాగానే ఆమెజీవితంకూడా భగ్నవీణ.

---


## నారసింహలేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, నిర్బలక, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.

పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి-నెల్లూరు జిల్లా.